రోడ్డు భద్రతపై అవగాహన ర్యాలీ

- హెల్మెట్ ధరించండి,సురక్షితంగా ఇంటికి చేరండి
- ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం, ప్రమాదాలను నివారిద్దాం : డిఎస్పీ శ్రీనివాస రెడ్డి

విశ్వంభర, కోదాడ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణ 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా కోదాడ పట్టణంలో రోడ్డు భద్రతపై భారీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కోదాడ పట్టణ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ స్థానిక ప్రజలను, వాహనదారులను విశేషంగా ఆకట్టుకుంది. కోదాడ పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని కోదాడ సబ్ డివిజనల్ డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, పట్టణ ఇన్‌స్పెక్టర్ శివశంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ ర్యాలీ పట్టణ పోలీస్ స్టేషన్ నుండి ప్రారంభమై ఖమ్మం క్రాస్ రోడ్డు మీదుగా రంగా థియేటర్ క్రాస్ రోడ్డు వరకు కొనసాగింది. ర్యాలీ పొడవునా పోలీసులు, పౌరులు హెల్మెట్లు ధరించి హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల అనుకోని రోడ్డు ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. "చాలావరకు ప్రమాదాల్లో తలకు తగిలే గాయాల వల్లే మరణాలు సంభవిస్తున్నాయి. కావున వాహనం నడిపే వారితో పాటు వెనుక కూర్చునే వారు కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి" అని ఆయన స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పిస్తున్నామని డిఎస్పీ తెలిపారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించినప్పుడే ప్రమాద రహిత సమాజం సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. స్థానిక వ్యాపారులు, వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ రోడ్డు భద్రతలో భాగస్వాములు కావాలని కోరారు.

హెల్మెట్ ధరించని వాహనదారులపై కఠిన చర్యలు: ఈ సందర్భంగా సిఐ శివ శంకర్ మాట్లాడుతూ,కోదాడ పట్టణంలో ట్రాఫిక్ నిబంధనల అమలును మరింత కఠినతరం చేయనున్నట్లు పట్టణ సిఐ శివ శంకర్ స్పష్టం చేశారు. శనివారం నిర్వహించిన 'అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీలో ఆయన పాల్గొని వాహనదారులకు కీలక హెచ్చరికలు జారీ చేశారు.ఇకపై కోదాడ టౌన్ పరిధిలో హెల్మెట్ వాడకాన్ని తప్పనిసరి చేస్తామని తెలిపారు. "కేవలం అవగాహన కల్పించడమే కాకుండా, క్షేత్రస్థాయిలో నిబంధనలను పక్కాగా అమలు చేస్తాం. హెల్మెట్ లేకుండా ప్రయాణించే వారిపై కేవలం జరిమానాలతో సరిపెట్టం. నిబంధనలను పదేపదే అతిక్రమించే వారిపై చట్టపరమైన కేసులు నమోదు చేయడానికి కూడా వెనుకాడబోము" అని ఆయన హెచ్చరించారు. ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని కోరుతూ, ప్రతి వాహనదారుడు తమ ప్రాణ రక్షణ కోసం స్వచ్ఛందంగా హెల్మెట్ ధరించాలని ఆయన సూచించారు. కోదాడ పట్టణాన్ని ప్రమాద రహిత జోన్‌గా మార్చేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని, వాహనదారులు పోలీసులతో వాగ్వాదానికి దిగకుండా ట్రాఫిక్ నియమాలను గౌరవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ ఎస్సై బొలిశెట్టి సుధీర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి, పట్టణ పోలీస్ సిబ్బంది, ట్రాఫిక్ పోలీసులు, స్థానిక ప్రముఖులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

లోక్ అదాలత్ లో 546 కేసులు పరిష్కారం

విశ్వంభర, రామన్నపేట: యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని రామన్నపేట కోర్టు పరిధిలో మొత్తం 546 కేసులకు పరిష్కారం లభించింది. శనివారం నాడు రామన్నపేట సీనియర్ సివిల్ జడ్జ్ జి.సబిత, సెకెండ్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు జడ్జి డి.సత్తయ్య లు కలిసి కోర్టు హాలులో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. రామన్నపేట జ్యుడిషియల్ సంబంధించి రామన్నపేట, వలిగొండ, మోత్కూరు, అడ్డగుదూరు స్టేషన్ పరిధిలో సివిల్, క్రిమినల్, బ్యాంకు, ప్రీ లిటిగేషన్, ఇతర ప్రీ లిటిగేషన్, పెట్టి కేసులు పరిష్కరించుకున్నారు. బ్యాంక్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసుల ద్వారా 5,18,350/ రూపాయలు అమౌంట్ రికవరీ చేయబడినట్లు తెలిపారు. అనంతరం జడ్జీ మాట్లాడుతూ, క్షణిక ఆవేశాలతో అప్పటి పరిస్థితులలో కేసులు పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ డబ్బులు, సమయం వృధా చేసుకునే బదులు రాజీమార్గమే రాజమార్గంగా కోర్టు పరిధిలో నిర్వహించే లోక్ ఆదాలత్ ను వినియోగించుకొని సమస్యలు పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ముందుకు రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు, పలు మండలాల ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు, వివిధ పోలీస్ స్టేషన్ల సిబ్బంది, కోర్టు సిబ్బంది, సంబంధిత అధికారులు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

అట్టహాసంగా సీతారాముల కళ్యాణం

విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ 56వ డివిజన్ లోని శ్రీ దేవాలయంలో శ్రీ లలితా త్రిపుర సుందరీదేవీ దేవాలయంలో శ్రీ రామనవమి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అట్టహాసంగా శ్రీ సీతారాములోరి కళ్యాణం జరిగింది. ముఖ్య అతిథిగా స్థానిక డివిజన్ కార్పొరేటర్ సిరంగి సునీల్ కుమార్ హాజరయ్యారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వదించారు. అనంతరం ఆలయ పూజారుల ఆధ్వర్యంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీరామ నవమి వేడుకలు



విశ్వంభర, హనుమకొండ: హనుమకొండ భీమారం 55వ డివిజన్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 55 డివిజన్ కార్పొరేటర్ జక్కుల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఆలయ అర్చకులు శ్రీనివాస్, శ్రీధర్ ఆచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తజనులను ఆశీర్వదించారు. అనంతరం శ్రీరామనవమి సందర్భంగా శ్రీ రాముడి శోభాయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసాచార్యులు, శ్రీధర్ ఆచార్యులు, శ్రీనాథచార్యులు. చింతల లక్ష్మణ్ , గుండె సాయికుమార్, చింత ప్రకాష్ ,గబ్బర్, వల్లాల శ్రీధర్, నాతి రమేష్, చాగంటి సదానందం, పప్పుల రమేష్, పప్పుల అన్నపూర్ణ, కురుమచలం అనిత, విమల తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన నిర్మలా జగ్గారెడ్డి

విశ్వంభర, సంగారెడ్డి: సంగారెడ్డి పట్టణంలోని రాజీవ్ పార్క్‌లో ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను శనివారం టీజేఐసీ చైర్మన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి, రెవెన్యూ అదనపు కలెక్టర్ మాధురి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్‌లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజేఐసీ చైర్పర్సన్ నిర్మలా జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ... రాజీవ్ పార్క్ పక్కన ఉన్న స్విమ్మింగ్ పూల్‌ను మరమ్మతులు చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. క్రీడాభివృద్ధిలో భాగంగా సుమారు రూ. 20 లక్షల వ్యయంతో ఈ పూల్‌ను పునరుద్ధరించినట్లు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడానికి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడానికి ఇటువంటి సదుపాయాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పిల్లల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంలో స్విమ్మింగ్ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, క్రీడా విభాగం సిబ్బంది, కౌన్సిలర్ లు శ్రీకాంత్ , రమేష్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

శాంతి కావాలంటే..మేం చెప్పినట్లు వినాలి

- గల్ఫ్ దేశాలకు ఇరాన్ హెచ్చరిక

విశ్వంభర, నేషనల్ బ్యూరో : అమెరికాఇజ్రాయెల్ సంయుక్త దాడుల నేపథ్యంలో ఇరాన్ కూడా గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. ఈ క్రమంలో ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ తమ పొరుగు దేశాలకు హెచ్చరికలు చేశారు. గల్ఫ్ దేశాల్లో దాడులు ఆగాలన్నా.. శాంతి, అభివృద్ధి నెలకొనాలన్నా తాము చెప్పినట్లు వినాలన్నారు. ఆయా దేశాల గగనతలాలను వినియోగించుకొని శత్రువులు తమపై దాడి చేస్తున్నారన్నారు. తమ గగనతలాలను వినియోగించుకోవడానికి అమెరికా, ఇజ్రాయెల్‌లకు అనుమతి ఇవ్వొద్దని బహ్రెయిన్, కువైట్, ఖతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, జోర్డాన్, ఇతర పశ్చిమాసియా దేశాలకు సూచించారు.

తాము ఏ దేశంపైనా ముందస్తు దాడులు చేయబోమని అనేక సార్లు స్పష్టం చేసినట్లు పెజెష్కియాన్ పేర్కొన్నారు. కానీ తమ మౌలిక సదుపాయాలు, అణు, ఆర్థిక కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే మాత్రం చూస్తూ ఊరుకోబోమని.. ప్రతీకారం తీర్చుకుంటామన్నారు. శత్రు స్థావరాలు భూస్థాపితం అయ్యే వరకు దాడులు కొనసాగిస్తామన్నారు. శత్రువులకు సహకరించిన వారిని కూడా వదలబోమన్నారు.

హర్ముజ్‌ను దాటిన మరో రెండు భారత నౌకలు..

భారత్ సహా తమ మిత్రులైన ఐదు దేశాల నౌకల కోసం హర్ముజ్ జల సంధిని తెరుస్తున్నట్లు ఇరాన్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఎల్పీజీని మోసుకొస్తున్న మరో రెండు భారత నౌకలు శనివారం హర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. 90,000 టన్నులకు పైగా ఎల్‌పీజీ (వంటగ్యాస్)ని తీసుకువస్తున్న బీడబ్ల్యూ ఈఎల్ఎం, బీడబ్ల్యూ టీవైఆర్ అనే రెండు నౌకలు హర్ముజ్‌ను దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయన్నాయి. మరో ఐదు భారతీయ ట్యాంకర్లు, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ సమీపంలోని జలాల్లో ఇరాన్ అనుమతి కోసం వేచి ఉన్నట్లు తెలుస్తోంది.

రేడియం స్టిక్కర్ల పేరుతో దోపిడీ

కోదాడలో లారీ యజమానుల అర్ధనగ్న ప్రదర్శన

విశ్వంభర, కోదాడ: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 60 ప్రకారం రేడియం స్టిక్కర్ల అమలు విధానాన్ని వ్యతిరేకిస్తూ కోదాడ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టారు. రేడియం స్టిక్కర్ల పేరుతో ప్రైవేట్ సంస్థలు అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎంవీఐ కార్యాలయం వద్ద రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా లారీ యజమానులు అర్ధనగ్న ప్రదర్శన చేపట్టి తమ నిరసనను వ్యక్తం చేశారు. కేవలం వెయ్యి రూపాయల ఖర్చుతో వచ్చే రేడియం స్టిక్కర్లను ప్రైవేట్ కంపెనీలు 6,000 నుంచి 8,000 రూపాయల వరకు వసూలు చేయడం పూర్తిగా దోపిడీ చర్యగా అభివర్ణించారు. ఖమ్మం రహదారిపై జరిగిన రాస్తారోకోతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. భారీగా వాహనాలు నిలిచిపోయాయి. ఈ సందర్భంగా నిరసనకారులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.అనంతరం రేడియం స్టిక్కర్లను అమర్చే ఆన్లైన్ సెంటర్ల వద్ద ఉన్న ప్లెక్సీలను తొలగించి తమ ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ విధానాన్ని తక్షణమే రద్దు చేసి, డ్రైవర్లు, లారీ యజమానులపై పడుతున్న ఆర్థిక భారం తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నంబర్ 60పై పునఃపరిశీలన చేయాలని, లేదంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ కరువు

రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

విశ్వంభర, హనుమకొండ: బిజెపి పాలిత ప్రాంతాల్లో మహిళలకు రక్షణ లేదని తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. బిజెపికి చెందిన 44 మంది ఎంపీలు, ఎమ్మెల్యేలు అత్యాచార, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్నారని చెప్పారు. హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ, లైంగిక వేధింపుల కేసుల్లో ఉన్న ఎంపీలకు ఆ పార్టీ రక్షణ కల్పిస్తోందని ఎరాబెల్లి స్వర్ణ ఆరోపించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ, మహిళకు గౌరవం ఇవ్వాలని అంటారు, మహిళల సంరక్షణ గురించి మాట్లడుతుతారు, దేశంలో మహిళల మీద జరుగుతున్న దాష్టీకాల మీద మాత్రం పెదవి విప్పరు, మహిళా మంత్రులు మౌనంగా ఉంటారు, కేంద్రం సహా బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కొందరు మంత్రుల వ్యవహారం ఆందోళన కలిగిస్తుందని అన్నారు. బేటీ బచావో బేటి పడావో కార్యక్రమం ప్రరంభించినప్పుడు వంద కోట్లకు పైగా హార్డింగ్లు ప్రకటన ఖర్చు చేసారు. బిడ్డలకు కష్టం వచ్చినప్పుడు మాత్రం ఎవరు పట్టించుకోరన్నారు. గుర్మీత్ రామ్ రహీమ్‌కు పరోల్ మంజూరు చేయడం, బిల్కీస్ బానో కేసులో దోషులకు క్షమాబిక్ష ఇవ్వడం వంటి ఎన్నో కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. బిజెపి ఎంపి సుబ్రమణ్య స్వామి కొంతమంది మహిళలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో అక్రమ సంబంధం వల్లనే ఎంపిలుగా, మంత్రులుగా ఎదిగారని ఆరోపించారు. సుబ్రమణ్య స్వామి మహిళల గురించి సీరియస్ ఆరోపణలు చేసినప్పటికీ, ప్రధాని, పాలక పార్టీ, ప్రభుత్వం ఎవరూ స్పందించడం లేదన్నారు. ప్రధాని మోదీ నియోజకవర్గం వారణాసిలో గత ఏడాది 1686 మహిళలపై నేరాలు జరిగాయని, ఇది పాలన వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, మంత్రుల పరిస్థితి రేపిస్తులను వెనుకేసుకు రావడం , విద్వేషాలు రెచ్చగొట్టేలా మతపరమైన స్టేట్మెంట్లు ఇవ్వడం బిజేపి లోని కొందరు ప్రజాప్రతినిధులకు పరిపాటిగా మారిందని చెప్పారు. ఇలాంటి చర్యలు, విధానాలతో అధికారం చేపట్టాలని, ఉన్న అధికారాన్ని కాపడుకోవాలని బిజేపి భావిస్తుందని, లైంగిక నేరాల ఆరోపణలు ఎంపీలు, ఎమ్మెల్యేలపై ఉన్నా, వారిని రక్షించే ధోరణి బిజెపికి ఉందని, రాజకీయ ప్రయోజనాల కోసం వారిని కాపాడుతున్నారని ఎర్రబెల్లి స్వర్ణ ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు నీలం పద్మ, బంక సరళ, నునావత్ రాధా, రాష్ట్ర జిల్లా మహిళా నాయకులు, మండల ,డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ

విశ్వంభర, మహేశ్వరం : కందుకూరు మండలం బాచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోన నూతనంగా మంజూరు అయినటువంటి ఇందిరమ్మ ఇల్లుకు గ్రామ సర్పంచ్ సబితా యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గుండవెల్లి అండాలుకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ కావడంతో ప్రొసీడింగ్ ఇచ్చి ముగ్గు పోయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో నిరుపేదైలన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చూస్తానని ఇల్లు లేని కుటుంబం ఏ ఒక్కరు ఉండదని అన్నారు. ఏ సమస్యలు ఉన్నా నేరుగా నా దృష్టికి తీసుకురావాలని సర్పంచి సబిత యుగేందర్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, వార్డ్ మెంబర్స్, నరసింహ, కృష్ణ, ఎంగిరి శెట్టి, రాజు, గ్రామపంచాయతీ కార్యదర్శి, శ్రీనివాస్ గౌడ్, యుగేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శ్రీశైలం, రాఘవేందర్, శ్రీశైలం,కత్తుల వెంకటేష్, నాగేష్ గౌడ్, లక్ష్మణ్, గ్రామ పెద్దలు వెంకటయ్య, శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం

విశ్వంభర, అనంతగిరి: మండలంలోని త్రిపురవరం గ్రామానికి చెందిన కొరివి సత్యనారాయణ ఆకస్మిక మరణానికి చింతిస్తూ అతని కుటుంబానికి 1996 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. 45000 రూపాయలు, 75 కేజీల బియ్యం సేకరించి మిత్రుని తల్లి కొరివి ధనమ్మకు సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వంగవీటి రాజశేఖర్, మామిడి నరసింహారావు, సట్టు నాగరాజు, కాసాని ధన మూర్తి, నరసింహ చారి, ఏనుగు శ్రీను, వెంకటేశ్వర్లు, సురేష్, వర్మ, విజయ్, హాసన్, జ్యోతి, కళావతి, రవి , ఉపేందర్, అప్పిరెడ్డి, సైదేశ్ తదితరులు పాల్గొన్నారు.

సీతారామచంద్రస్వామికి పట్టువస్త్రాలు

విశ్వంభర, హనుమకొండ: గ్రేటర్ వరంగల్ 49వ డివిజన్ పరిధిలోని హనుమకొండ రెవెన్యూ కాలనీ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఆలయ ప్రధాన అర్చకులు అరవెల్లి శ్రీకాంతాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరామనవమి పండుగని పురస్కరించుకుని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవంను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సీతారామచంద్రస్వామి దేవాలయం కమిటీ అధ్యక్షుడు సాంబమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణంకు ముఖ్య అతిథులుగా హానుమకొండ జిల్లా కలెక్టర్ ఛాహత్ భాజ్ పాయ్, ఎన్పిడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి దంపతులు హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హానుమకొండ జిల్లా ఇంచార్జి జడ్జి శ్రీదేవి దంపతులు, వరంగల్ జిల్లా జడ్జి వీబీ నిర్మలా గీతాంబ,వరంగల్ నగర పోలీసు కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, శాసన మండలి సభ్యులు సిరికొండ మధుసూదనాచారి, మాజీ శాసనసభ సభ్యులు మార్తినేని ధర్మారావు,మాజీ కుడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ మానస రాం ప్రసాద్, 60 వ డివిజన్ కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.అనంతరం భక్తులకు మహా అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.

31న భగవాన్ మహావీర్ జన్మదినం

విశ్వంభర, బషీర్ బాగ్: జైన మతంలోని శ్వేతాంబర, దిగంబరలకు అత్యంత ముఖ్యమైన పండుగలలో ఒకటైన భగవాన్ మహావీరుని 2625వ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 31న హైదరాబాద్ లో ఘనంగా నిర్వహిస్తున్నామని శ్రీ జైన్ సేవా సంఘ్ మార్గదర్శక మండల్ చైర్మన్ యోగేష్ కుమార్ సింగ్ తెలిపారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీ జైన్ సేవా సంఘ్ అధ్యక్షులు ఉమేష్ బాజీరెచ్చ, సీనియర్ ఉపాధ్యక్షులు కైలాష్ భండారి, ఉపాధ్యక్షులు వినోద్ ముఖాన, కార్యదర్శి విమల్ ముథ, కోశాధికారి సురేష్ సూరన, సంయుక్త కార్యదర్శి యోగేష్ సోని, ముఖ్య కన్వీనర్ లు సునీల్ కావడియా, దిలీప్ భండారి, దిలీప్ షెటియా, వర్కింగ్ కమిటీ సభ్యులు అశోక్ ముథ, మనోజ్ టాటెడ్, రాకేష్ సూరన, మహావీర్ టాటెడ్ లాతోకలసి మాట్లాడుతూ, శ్రీ జైన్ సేవా సంఘ్ స్వచ్ఛంద సంస్థగా తెలంగాణలోని జైన సమాజానికి, తెలంగాణ సామాన్య ప్రజానీకానికి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు బాధితులకు సహాయం చేయడం, పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందించడం, అలాగే వైద్య సదుపాయాలు అరుదుగా లభించే గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం వంటి విశేషమైన సేవలను అందిస్తుందని తెలిపారు. మహావీర్ జయంతి అనేది జైనులకు ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే అతిపెద్ద జైన పండుగ అని, జైన మత స్థాపకులు, 24వ తీర్థంకరులైన భగవాన్ మహావీరుని స్మృత్యర్థం ఈ వేడుకలు జరుగుతాయని, 2625వ భగవాన్ మహావీర్ జన్మ కళ్యాణక్ మహోత్సవాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ వేడుకల్లో ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర మైనారిటీల కమిషన్ సభ్యులు హిమాన్షు బాప్నా, విశ్వ హిందూ పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు హుకుంచంద్జీ సాప్లా పాల్గొంటారని వెల్లడించారు.

కొలతల ప్రకారమే ఇల్లు నిర్మించుకోవాలి

విశ్వంభర, మహేశ్వరం: మహేశ్వర మండల కేంద్రంలోని శనివారం గ్రామ పంచాయతీ ద్వారా అనుమతులు పొంది నూతనముగా గృహ నిర్మాణం చేపడుతున్నపెద్దమ్మ పవన్ కల్యాణ్ తండ్రి పెద్దమ్మ దశరత్ గృహ నిర్మాణ మార్కింగ్ కొలతల గురించి గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ పాలకవర్గంతో గ్రామ పంచాయతీ సెక్రెటరీ సుజాత తో కలిసి స్థలాన్ని పరిశీలించి పాలక వర్గం చూపిన కొలతల ప్రకారమే ఇంటి నిర్మాణం చేయాలని చెప్పారు. సర్పంచ్ నవీన్ మాట్లాడుతూ, గ్రామంలో ఎవరైనా నూతనంగా ఇల్లు నిర్మిస్తే పంచాయతీ చూపించిన కొలతల ప్రకారం అలాగే రోడ్డుకు సెట్టు బ్యాక్ వదిలి ఇంటి నిర్మాణం చేపట్టాలని ఎవరైనా ఇల్లు నిర్మాణంలో గ్రామ పంచాయతీ పర్మిషన్ లేకుండా చేస్తే వారిపై చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాల్సి వస్తుందని తెలియజేశారు . ఈ కార్యక్రమములో గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, ఉప సర్పంచ్ జొరల రమేశ్, వార్డు సభ్యులు తింగిరికారి బేబీ, పోల్కం సునీత, ఆవులకాడి కిష్టామ్మ, స్వర్ణగంటి సంజీవ, మహమ్మద్ ఆజం, కడమోని స్వాతి, వత్తుల శాలిని, కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, ఆకుల వీరిబాబు, సున్నం స్వప్నా, జటావత్ రుకేష్, రెవెళ్ళ చంద్రమౌళి, పంచాయతీ కార్యదర్శి సుజాత పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్టు కు పరామర్శ

విశ్వంభర, సూర్యాపేట: హార్ట్ సమస్యతో బాధపడుతూ ఖమ్మం ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఇంటి వద్ద బెడ్ రెస్ట్ తీసుకుంటున్న సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు బొజ్జ ఎడ్వర్డ్ ను తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్ అసోసియేషన్ నాయకులు, కమిటీ సభ్యులు శనివారం ఉదయం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఎడ్వర్డ్ ను పరామర్శించిన వారిలో అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కందుకూరి యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గౌస్, రాష్ట్ర కోశాధికారి కొరివి సతీష్ యాదవ్ , ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు దుస్సా చంద్రశేఖర్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుంటి శ్రీనివాస్ నియోజకవర్గ కమిటీ సభ్యులు సందీప్ అబ్దుల్ అజీజ్ తదితరులు ఉన్నారు.

మురళినగర్ లో సీతారామ కళ్యాణం

విశ్వంభర, మహేశ్వరం : కందుకూరు మండలం మురళి నగర్ గ్రామంలో రాములవారి కళ్యాణం గ్రామ సర్పంచ్ నేహా భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో శ్రీరామనవమి సందర్భంగా సీతారాముల కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవానికి స్థానిక ప్రజలు హాజరై స్వామివారి కళ్యాణాన్ని తిలకించారు. రాముల వారి కళ్యాణం వేద పండితుల మధ్య సీతారాముల విగ్రహాలను అందంగా ముస్తాబు చేసి రాములవారితో సీతమ్మ మెడల